క్లుప్తంగా

గడపగడపకూ బీజేపీ



కరపత్రాలు పంచుతున్న రఘునాథ్

మంచిర్యాలటౌన్: గడపగడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని తిరుమలగిరి కాలనీ, కైలాసగిరి కాలనీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, బీజేపీ అధికారంలోకి వస్తే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలు లేకుండా, సమర్థవంతమైన పాలనను బీజేపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీజేపీని గెలిపించాలని కోరారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

బెల్లంపల్లిరూరల్: సమస్యల పరిష్కారం కోసం ఐకేపీ వీవోఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. బెల్లంపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం సమ్మెలో భాగంగా వీవోఏలు వంటావార్పుతో నిరసన తెలిపారు.

వీవోఏలకు సంఘీభావం

చెన్నూర్: ప్రభుత్వం వీవోఏల డిమాండ్లను నెరవేర్చాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఐకేపీ కార్యాలయం ఎదుట వీవోఏలకు బీఎస్పీ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నిట్టూరి సారయ్య, చెడెంకి మాంతయ్య, రావుల బాపు, ఆత్కూరి రాజలింగయ్య, నరేశ్, వీవోఏలు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న సురేఖ

మంచిర్యాలటౌన్/నస్పూర్: కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నిర్వహిస్తున్న చలివేంద్రాలను జిల్లా కేంద్రంలోని ఏడు ప్రాంతాల్లో మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏటా చలివేంద్రాలను ఏర్పాటు చేసి, చల్లని తాగునీటిని ప్రజలకు అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, కౌన్సిలర్ రామగిరి బానేశ్, ఒడ్డె రాజమౌళి, నస్పూర్‌లో కౌన్సిలర్ సురిమిల్ల వేణు, డీసీసీ జనరల్ సెక్రటరీ భూపతి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఫిట్ కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్(1630/1982) ఆర్కే 5గని ఫిట్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఫిట్ సెక్రెటరీగా బోడ యాదగిరి, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీగా నమిల్ల దినేశ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అసాది తిరుపతి, ఏ రిలే ఇన్‌చార్జిగా తాటి రవి, బీ రిలే ఇన్‌చార్జిగా కాంపెల్లి విజయ్, సీ రిలే ఇన్‌చార్జిగా ఎల్కటూరి భరత్, డీ రిలే ఇన్‌చార్జి బట్టు రాంకిషన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నెలబోయిన కుమార్, కార్యదర్శి సదిరం రాజేంద్రప్రసాద్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నూరి శ్రీనివాస్, నాయకులు చేరివెల్లి సురేశ్, కాంత్రికుమార్ పాల్గొన్నారు.

13వ రోజుకు జేపీఎస్, ఓపీఎస్‌ల దీక్ష



దీక్షలో పాల్గొన్న జేపీఎస్, ఓపీఎస్‌లు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): తమను రెగ్యులర్ చేస్తూ జేపీఎస్, ఓపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ మంచిర్యాల ఐబీ చౌరస్తాలో చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె బుధవారం 13వ రోజుకు చేరింది. న్యాయమైన డిమాండ్ సాధనకు శాంతియుత పోరు సాగిస్తున్న తమను వెంటనే విధుల్లో చేరాలని లేనిపక్షంలో విధుల నుంచి పూర్తిగా తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరించడం శోచనీయమని పేర్కొన్నారు. కాగా పత్రికల్లో జేపీఎస్, ఓపీఎస్‌లు విధుల్లో చేరుతున్నారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. వీరి సమ్మెకు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ, జిల్లా కన్వీనర్ చెన్నూరి సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు చిప్పకుర్తి మల్లేశ్ సంఘీభావం తెలియజేస్తూ నిబంధనల మేరకు నియామకం కాబడిన జేపీఎస్‌లను వెంటనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సత్తాచాటిన సర్కారు బడులు


'పది' ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు | అభినందించిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు



పూజిత



రోహిత్



వంశీ



దుర్గం గంగాధర్



ఆనె.జాహ్నవి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో హాజీపూర్ మండలం మెరుగైన ఫలితాలతో గుర్తింపు చాటింది. ముల్కల్ల, రాపల్లి, దొనబండ, హాజీపూర్‌లలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్‌లు సాధించి స్ఫూర్తిగా నిలిచారు. దొనబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దుర్గం గంగాధర్ 9.5 , జశ్వంత్ 9, దుర్గం గంగాధర్ 9.5 జీపీఏలు సాధించారు. పాఠశాలలో 85శాతం మంది ఉత్తీర్ణ త సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు హన్మండ్లు తెలిపారు. సబ్బెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూజిత, రోహిత్, సామల వంశీలు 9.3జీపీఏ సాధించారు. మొత్తం 88శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాహ్నవి 8.8జీపీఏ సాధించింది. ముల్కల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామగిరి వేణు, గోళ్ల వైష్ణవి 8.8జీపీఏ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు గణపతిరెడ్డి తెలిపారు.

దండేపల్లిలో...

దండేపల్లి: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియంలో 25మంది విద్యార్థులకు 17మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లిష్ మీడియంలో 68మందికి గాను 66మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వారక ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియంలో ఏడుగురికి నలుగురు పాసయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో 21మందికి మొత్తం మంది పాసయ్యారు. రెబ్బనపల్లిలో 41మందికి 34మంది, కొర్విచెల్మలో 8మందికి మొత్తం మంది పాసయ్యారు. వెల్గనూర్‌లో తెలుగు మీడియంలో 21మందికి 17 మంది, ఇంగ్లిష్ మీడియంలో 30మందికి మొత్తం ఉత్తీర్ణులయ్యారు. దండేపల్లి కేజీబీవీలో 29 మందికి 26మంది ఉత్తీర్ణత సాధించారు. గుడిరేవులో 14 మందికి 9 మంది, గూడెంలో నలుగురికి నలుగురు పాసయ్యారు. తాళ్లపేటలో తెలుగు మీడియంలో 14మందిలో 10మంది, ఇంగ్లిష్ మీడియంలో 30మందికి 27మంది ఉత్తీర్ణత సాధించారు. లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో 99మందికి గాను 89మంది ఉత్తీర్ణులయ్యారు.

దండేపల్లి టాపర్లు వీరే..

మండలంలోని వెల్గనూర్ ఉన్నత పాఠశాలకు చెందిన సామల మౌనిక 9.8జీపీఏ, ఆకుల హర్షిత 9.7, రెబ్బనపల్లికి చెందిన జంబోజి రమాప్రసన్న 9.7 జీపీఏ, లింగాపూర్ ఆదర్శ పాఠశాలకు చెందిన ముత్తినేని మణితేజ 9.7జీపీఏ, అరుణ్‌కుమార్ 9.5జీపీఏ, దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీనిధి 9.3జీపీఏ, ద్వారక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇందారపు ఆనతి 9.2జీపీఏలు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

తాండూర్‌లో 86శాతం..

తాండూర్: పది ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 86శాతం ఉత్తీర్ణత సాధించాయి. 359మంది విద్యార్థులు పరీక్ష రాయగా 308 మంది ఉత్తీర్ణులయ్యారు. తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 113 మంది విద్యార్థులకు 96మంది, రేచినీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 72మందికి 55మంది, అచ్చలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 29మందికి 25మంది, తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27మందికి 21మంది, తాండూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో 10మందికి 9మంది, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 41మందికి 36మంది, మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల విద్యాలయంలో 67మందికి 66మంది పాసయ్యారు.

కాసిపేటలో 76.2శాతం..

కాసిపేట: మండలంలో 458మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 349మంది పాసై 76.2శాతం ఉత్తీర్ణత సాధించారు. కాసిపేట జిల్లాపరిషత్ పాఠశాలలో ఇంగ్లిష్, తెలుగు మీడియంలో 41మంది విద్యార్థులు పరీక్ష రాయగా 28మంది ఉత్తీర్ణత సాధించారు. దేవా పూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో 21మంది విద్యార్థులకు 13మంది పాసయ్యారు. ధర్మరావుపేట జిల్లాపరిషత్ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో 17మందికి 12మంది, తెలుగు మీడియంలో ఏడుగురు విద్యార్థులకు నలుగురు ఉత్తీర్ణుల య్యారు. దేవాపూర్ బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో 28మంది బాలికలకు 14మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 34మందికి 25మంది పాసయ్యారు. మోడల్‌స్కూల్‌లో 98మంది విద్యార్థులకు 73మంది ఉత్తీర్ణత సాధించారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో 69మందికి 67 మంది ఉత్తీర్ణత సాధించారు.

చెన్నూర్‌లో కొమ్మెర టాప్..

చెన్నూర్‌రూరల్: పదో తరగతి పరీక్షల్లో మండలంలోని కొమ్మెర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని డి.దివ్య9.5జీపీఏ సాధించి తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే పాఠశాలకు చెందిన ఎస్.అంజి 9.3జీపీఏ సాధించాడు. సుద్దాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి ఎస్.రఘురాం 9.3జీపీఏ సాధించాడు. ఆస్నాద జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వైష్ణవి 8.7, కిష్టంపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి అంకిత 8.7జీపీఏ సాధించినట్లు ఎంఈవో రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఆస్నాద పాఠశాలలో 94శాతం ఉత్తీర్ణత సాధించగా, కిష్టంపేట పాఠశాలలో 71శాతం ఉత్తీర్ణత, సుద్దాల పాఠశాలలో 89శాతం ఉత్తీర్ణత, దుగ్నెపల్లి పాఠశాలలో 66శాతం ఉత్తీర్ణత, పొక్కూరు పాఠశాలలో 62శాతం ఉత్తీర్ణత, కొమ్మెర పాఠశాలలో 85శాతం ఉత్తీర్ణత సాధించారు.



దివ్య (9.5 జీపీఏ)

భీమిని, కన్నెపల్లిలో...

భీమిని: కన్నెపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9.8 జీపీఏతో పుల్లూరి వైష్ణవి, రాచకొండ సంజన మండల టాపర్లుగా నిలిచారు. భీమిని మండలంలోని కస్తూరిబా పాఠశాలలో కె.సంధ్యారాణి, స్వరూప, స్వప్న 9జీపీఏ సాధించారు. వీరిని ఎంఈఓ మహేశ్వర్‌రెడ్డి అభినందించారు.

నెన్నెలలో 58శాతం ఉత్తీర్ణత

నెన్నెల: 2022-23విద్యా సంవత్సరంలో మండలంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలంలో 58శాతం విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. నెన్నెల, ఆవుడం, మైలారం, గుండ్లసోమారం, కేజీబీవీ పాఠశాలల నుంచి 235మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 136మంది పాసయ్యారు. నెన్నెల హైస్కూల్ నుంచి జాడి అనూష, గన్‌పూర్‌కు చెందిన దేవరకొండ జ్యోతిక 9.0జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఫలితాల్లో అమ్మాయిలే సత్తా చాటారు. టాపర్లుగా నిలిచిన అనూష, జ్యోతికలను సర్పంచ్‌లు తోట సుజాత, పంజాల లక్ష్మి, ఎంఈఓ మహేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎం నారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

భీమారంలో పడిపోయిన 'పది' రిజల్ట్

భీమారం: మండలంలో పది పరీక్షల రిజల్ట్ దారుణంగా పడిపోయింది. మొత్తం 169మంది పరీక్షలకు హాజరు కాగా కేవలం 67మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 90మంది విద్యార్థులకు 40మంది, నర్సింగాపూర్ జెడ్పీఉన్నత పాఠశాలలో 11మందికి 9మంది, గిరిజన ఆశ్రమపాఠశాలలో 24మందికి కేవలం 5గురు, కస్తూర్బాగాంధీ విద్యాలయం నుంచి 44మందికి గాను 13మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో రాధాకృష్ణమూర్తి తెలిపారు.

మందమర్రిలో91.63శాతం

మందమర్రిరూరల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 91.63 శాతం మంది విద్యార్థులు పాసయ్యా రు. మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్సియల్ స్కూల్లో 95.95 శాతం ఉత్తీర్ణత సాధించగా విద్యార్థిని బండారి శృతి 10/10 జీపీఏ సాధించింది. మోడల్ స్కూల్లో 96మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 100శాతం ఉత్తీర్ణత సాధించారు.



బండారి శృతి (10జీపీఏ)

జైపూర్‌లో 65శాతం...

జైపూర్: మండల వ్యాప్తంగా పది ఫలితాల్లో 65.50శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, గురుకులం పాఠశాలలో మొత్తం 342మంది పరీక్షలు రాయగా, 224మంది ఉత్తీర్ణత సాధించారు. జైపూర్ గురుకులంకు చెందిన కే.రాఘవేంద్ర 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. గురుకులంలో 79మందికి 79మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన కీర్తన, శ్రీజ, సాహిత్య ముగ్గురు విద్యార్థులు 9.3జీపీఏ సాధించి మండల ద్వితీయ టాపర్లుగా నిలిచారు. వీరిని గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ బాల భాస్కర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఫణిబాల అభినందించారు.



రాఘవేంద్ర (10 జీపీఏ)

కోటపల్లిలో 66 శాతం..

కోటపల్లి: పది ఫలితాల్లో మండల వ్యాప్తంగా 66శాతం ఉత్తీర్ణత సాధించింది. 362మంది విద్యార్థులు పరీక్ష రాయగా 241మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ తిరుపతిరెడ్డి తెలిపారు. కోటపల్లి బాలుర గురుకుల పాఠశాల మాత్రమే 100శాతం ఉత్తీర్ణత పొందగా నర్ర అజయ్‌కుమార్ 10జీపీఏ, జాడి అజయ్ బాబు9.7జీపీఏ, వెన్నపురెడ్డి అభిరాం 9.5జీపీఏలు సాధించారు. కోటపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన ఆల్మాస్ నాజీయ 9.7, శ్రీ చరణ్య 9.5 సాధించారు.



అజయ్ (10 జీపీఏ)

వేమనపల్లి జెడ్పీహైస్కూల్ 100శాతం..

వేమనపల్లి: మండలంలోని జెడ్పీ హైస్కూల్ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించింది. తోకల శృతి 9.7జీపీఏతో మండల టాపర్‌గా నిలువగా, కుర్సింగ కవిత 9.5జీపీఏ, నీల్వాయి కేజీబీవీకి చెందిన బి.అంజలి 9.5జీపీఏతో రెండో స్థానంలో నిలిచారు. నీల్వాయి కేజీబీవీ పాఠశాలలో 45మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43మంది ఉత్తీర్ణత సాధించారు. వేమనపల్లి ఏహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 38మంది విద్యార్థులకు 36మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిని ఎంఈఓ తిరుపతిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం అభినందించారు.

జన్నారం మండల టాపర్‌గా శ్రీరాముల సంహిత

జన్నారం: పది పరీక్ష ఫలితాల్లో జన్నారం మండలం కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీరాముల సంహిత పది జీపీఏ పాయింట్లు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలో ఒకరికే పది పాయింట్లు రాగా, కామన్‌పల్లి ఉన్నత పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించింది. బాదంపల్లి ఉన్నత పాఠశాల 96శాతం ఉత్తీర్ణత సాధించి రెండో స్థానంలో నిలిచింది. పది పాయింట్లు సాధించిన సంహితను, ఆమె తల్లిదండ్రులను, తొమ్మిది పాయింట్లకు పైగా సాధించిన విద్యార్థులను కలమడుగు ఎంపీటీసీ స్వరూపరాణి, ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్, ఎన్‌సీసీ అధికారి కట్ట రాజమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నస్పూర్‌లో...

నస్పూర్: మండలంలోని తీగల్‌పహడ్ జెడ్పీ హెచ్ఎస్‌లో 70శాతం ఉత్తీర్ణత సాధించగా ఓ.అరుణ్‌కుమార్ ఇంగ్లిష్ మీడియంలో 9.7జీపీఏ సాధించాడు. కేజీబీవీలో 93శాతం సాధించగా ఇంగ్లిష్ మీడియంలో పి.లక్ష్మిసాధ్విక 9.5జీపీఏ సాధించింది. సీతారాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 60శాతం ఉత్తీర్ణత సాధించగా స్పందన 8.5జీపీఏ సాధించింది. విలేజ్ నస్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 57శాతం ఉత్తీర్ణత సాధించింది.



అరుణ్‌కుమార్

గురుకుల విద్యార్థుల హవా

బెల్లంపల్లిరూరల్: మండలంలోని తెలంగాణ ప్రభు త్వ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు జ యభేరి మోగించారు. 74మంది పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పి.ఉదయ్ కుమార్ రెడ్డి 10జీపీఏ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. చంద్రవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించింది.



ఉదయ్‌కుమార్‌రెడ్డి (10 జీపీఏ)

'మిమ్స్' విద్యార్థుల విజయకేతనం



బి. హరిణి



టి. హాసిని



సంఘమిత్ర



ఎ. వర్ష



ఎం. విశృత

మంచిర్యాలఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పది ఫలితాల్లో మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ ప్లే పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి.శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ.. పది ఫలితాల్లో మిమ్స్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బి.హరిణి, టి.హాసిని, సీహెచ్.సంఘమిత్ర, ఎ.వర్ష, ఎం.విశృత అనే ఐదుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్ పి.ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్స్ శ్రీధర్‌రావు, ఎం.విజయ్‌కుమార్, ప్రిన్సిపల్ జయశ్రీ దేశ్‌ముఖ్, అధ్యాపకులు అభినందించారు.

'రాఘవేంద్ర లిటిల్ హాన్స్' జయభేరి



స్పందన



అంజలి



హర్షిని



సాయికుమార్



గాయత్రి

జన్నారం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థిని స్పందన 9.7పాయింట్లు సాధించగా, మరో ఆరుగురు 9పాయింట్లకు పైగా పాయింట్లు సాధించగా, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, కరస్పాండెంట్ ఎర్ర చంద్రశేఖర్ విద్యార్థులను అభినందించారు.

స్లేట్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఎల్.శివ



సాయి హర్షిత్



శ్రీనిధి



తనూజ



చందు

జన్నారం: మండల కేంద్రానికి చెందిన స్లేట్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎల్.శివ 9.8 జీపీఏ పాయింట్లు సాధించగా, 41మంది విద్యార్థులు 9పాయింట్లకు పైగా సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వందశాతం ఉత్తీర్ణత సాధించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

బెల్లంపల్లిలో సీపీఐ ప్రజా పోరుయాత్ర

బెల్లంపల్లి: అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం బెల్లంపల్లిలో బుధవారం సీపీఐ నాయకులు, కార్యకర్తలు ప్రజా పోరుయాత్రను నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని కన్నాలబస్తీ, మధునన్న నగర్, టేకుల బస్తీ, హన్మాన్‌బస్తీ, కాంట్రాక్టర్ బస్తీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. సీపీఐకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి అలరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి శ్రీధర్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ అమరుడు రాంచందర్ వర్ధంతి

కాసిపేట: మండలంలోని దేవాపూర్ నాయ కపుగూడలో బుధవారం ఆదివాసీ అమరుడు, నాయకపోడ్ సేవాసంఘం వ్యవస్థాపకుడు మద్ది రాంచందర్ వర్ధంతిని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, ఆదివాసీ నాయక్‌పోడ్ రాష్ట్ర కోశాధికారి బాపు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరి భీంరావు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో వైద్య శిబిరం

చెన్నూర్‌రూరల్: మండలంలోని కన్నెపల్లిలో అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించారు. ఎండదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ శిబిరంలో వైద్యుడు ముస్తఫా, హెచ్ఈవో జగదీశ్, ఏఎన్‌ఎంలు రిబ్కా, హెచ్ఈ చౌదరి, ఆశకార్యకర్త సువర్ణ పాల్గొన్నారు.

బెల్లంపల్లి మండల సర్వేయర్‌గా మణిరాజు

బెల్లంపల్లి: మండల సర్వేయర్‌గా మణిరాజు నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన మండల సర్వేయర్ సుధాకర్‌ను తాండూర్ మండలానికి బదిలీ చేశారు. కొత్తగా విధుల్లో చేరిన సర్వేయర్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

క్రీడా స్ఫూర్తిని నింపేందుకే సీఎం కప్ పోటీలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఈ నెల 15, 16, 17 తేదీల్లో 2023సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అబ్దుల్‌హై తెలిపారు. హాజీపూర్ ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు సీఎం కప్‌కు సంబంధించి మండల స్థాయిలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు.

నెన్నెల: యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రమాదేవి అన్నారు. నెన్నెల ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారులు ప్రజాప్రతినిధుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

దండేపల్లి: సీఎం కప్ పోటీలు నిర్వహించేందుకు మండలంలోని ద్వారక ఉన్నత పాఠశాల క్రీడామైదానాన్ని ఎంపిక చేశారు. క్రీడా మైదానాన్ని ఎంపీడీవో మల్లేశం బుధవారం పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ గీత, జూనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్ ఉన్నారు.

ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష

వేమనపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మయ్య బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో పెండింగ్‌లో ట్విన్‌పిట్‌లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధిహామీ కూలీల సంఖ్య 100కు తగ్గకుండా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీడీపీఎల్‌ఆర్‌సీ సురేష్, ఎంపీఓ బాపురావు, ఈసీ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం

మందమర్రిరూరల్: మే డే దినోత్సవం రోజు శ్రమశక్తి అవార్డు అందుకున్న ఏరియా వర్క్‌షాపు ఉద్యోగులు తోట రాజిరెడ్డి ఇప్ప సమ్మయ్య, బిల్ల మాధవరెడ్డిలను బుధవారం ఏరియా వర్క్‌షాపులో ఫిట్ కార్యదర్శి కొండల్‌రావు ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సంపత్, వెంకటేశ్వర్లు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పీవీరావుకు నివాళి

పాతమంచిర్యాల: దళితులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం వస్తుందనే ఉద్దేశంతో మాలమహానాడు సంఘాన్ని స్థాపించిన మహనీయుడు వీవీరావు(పోతుల విఘ్నేశ్వర్‌రావు) అని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కుంబాల రాజేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో పీవీరావు జయంతిని బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, ఉపాధ్యక్షుడు గోపి, నాయకులు పాల్గొన్నారు.

కర్ణమామిడిలో గడపగడపకూ బీఆర్ఎస్

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని కర్ణమామిడిలో బుధవారం రెండో రోజూ గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, లబ్ధిపొందిన వారితో ముచ్చటిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.

కార్మికులకు పదోన్నతి పత్రాల పంపిణీ

శ్రీరాంపూర్: ఆర్కే 5బి గనిలో వివిధ కేటగిరిల్లో పలువురు కార్మికులకు బుధవారం గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్ పదోన్నతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. పదోన్నతులు పొందిన ఉద్యోగులు మరింత బాధ్యతతో పనిచేయాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలన్నారు. కార్యక్రమంలో గని రక్షణాధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్, అసిస్టెంట్ మేనేజర్ రాంచందర్, ఫిట్ సెక్రెటరీ టీ.సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ నీలం సదయ్య తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతులు పొందిన కార్మికులు